సిర్గాపూర్ : సీఎం దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కంది జాతీయ రహదారిపై సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న మండలాధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి ,బీఆర్ఎస్ నాయకులు

మనూరులో సీఎం దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సంగారెడ్డిలో సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



రాయికోడ్ : ప్రధాన రహదారిపై నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ శ్రేణులు

నిరసనలు.. దిష్టిబొమ్మల దహనం

రైతు భరోసా అమలు కాకపోవడంపై నిరసన వెల్లువ

నాగల్‌గిద్దలో రోడ్డు పై నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వట్‌పల్లి : మండల కేంద్రంలో రైతులకు న్యాయం చేయలంటూ ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఆదివారం రైతు భరోసా అమలు చేయకపోవడంపై నిరసనలు వెల్లువెత్తాయి. బీఆర్ఎస్ నాయకులు, రైతులు రాస్తారోకోలు, సీఎం దిష్టిబొమ్మలను దహనం చేశారు. రైతుకు భరోసా కల్పిస్తామనే హామీ ఇచ్చిన కాంగ్రెస్.. తీరా గెలిచిన తర్వాత హామీలను విస్మరించిందన్నారు. వానకాలానికి సంబంధించిన రైతు భరోసా ఇక రాదని స్వయంగా వ్యవసాయశాఖ మంత్రి ప్రకటించడం రైతులను ఘోరంగా మోసం చేయడమేనని వారు దుయ్యబట్టారు. సీఎం వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

- సంగారెడ్డి జిల్లా నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ, అక్టోబర్ 20

జిన్నారం : అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు వెంకటేశంగౌడ్, ఆదర్శ్‌రెడ్డి, బాల్‌రెడ్డి, మెట్టు కుమార్ యాదవ్

కంగ్టిలో సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మునిపల్లిలో సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సదాశివపేట : నల్ల కండువాలు ధరించి నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

అందోల్ : జోగిపేటలో ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నిజాంపేట్ చౌరస్తాలో రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సిద్ధి వినాయక ఆలయాల్లో పూజలు

జహీరాబాద్, అక్టోబర్ 20 : మండలం లోని న్యాల్‌కల్ , రేజింతల్ గ్రామ శివారులో స్వయంభువుగా వెలిసిన శ్రీసిద్ధివినాయక ఆలయంలో భక్తుల దర్శనాలతో సందడిగా మారింది. సంకష్టహర చతుర్థి దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం ఉదయం నుంచే ఆలయ పూజారులు స్వామి వారికి అభిషేకం, గణపతి హోమం, మహా మంగళహారతి తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. మన రాష్ట్రం నుంచే కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి భక్తులు తరలి వచ్చి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్నారు. మండలంలోని హద్నూర్‌లోని వరసిద్ధివినాయక, చీకూర్తి గ్రామం లోని సిద్ధి వినాయక ఆలయాల్లో కూడా సంకష్టహర చతుర్థి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా ఆలయాల కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

హద్నూర్ వరసిద్ధివినాయక స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు

ఘనంగా కలశాల ఊరేగింపు

రాయికోడ్‌లో కలశాలతో ఊరేగింపు నిర్వహిస్తున్న మహిళలు

రాయికోడ్,అక్టోబర్ 20 : మండల కేంద్రమైన రాయికోడ్‌లో ఆదివారం నిండు కలశాల ఊరేగింపు మహోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం హనుమాన్ మందిరంలో గణపతి హోమం నిర్వహించారు. సోమవారం మందిరం ఆవరణలో గజస్తంభం ఏర్పాటు, పలు కార్యాక్రమలు నిర్వహించనున్నామని నిర్వాహకులు తెలిపారు.

ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలి

ఝరాసంగం, అక్టోబర్ 20 : ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఎయిడ్స్ నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో స్కోప్ స్వచ్ఛంద సంస్థ ద్వారా ప్రతి గ్రామంలో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి ఉచితంగా హెచ్ఐవీ పరీక్షలు నిర్వహించి వాటి వివరాలను రహస్యంగా ఉంచుతామని స్కోప్ స్వచ్ఛంద సంస్థ డీఆర్పీ రమేశ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఎల్గోయి, మాచనూర్ గ్రామాల్లో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు కళాజాత బృందం కళాకారులు ఆటపాటల ద్వారా హెచ్ఐవీ ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు. స్కోప్ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా దుర్గమ్మతల్లి జాతర

గుమ్మడిదల,అక్టోబర్ 20 : దుర్గమ్మతల్లి దేవాలయంలో అమ్మవారి జాతరను కన్నుల పండువగా నిర్వహించారు. ఆదివారం మండలంలోని బొంతపల్లిలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు కావలి శంకర్‌యాదవ్, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో దుర్గమ్మతల్లి జాతరను నిర్వహించారు. ఉదయం అమ్మవారి అభిషేకాలు, ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం పోతురాజుల విన్యాసాలు, డప్పువాయిద్యాలతో మహిళలు బోనాలతో అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. తర్వాత రంగంతో భవిష్యవాణి తెలిపారు. దుర్గమ్మఅమ్మవారికి మాజీ ఎంపీపీ సద్దిప్రవీణావిజయభాస్కర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఆలేటి నవీనాశ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ నాగేందర్‌గౌడ్, నాయకులు సద్ది విజయభాస్కర్‌రెడ్డి, నాయకులు ప్రత్యేక పూజలు చేశారు.

కాల్వలోపడి వ్యక్తి మృతి

జహీరాబాద్, అక్టోబర్ 20 : ప్రమాదవశాత్తు నీటి కాల్వలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన న్యాల్‌కల్ మండలంలోని చాల్కిలో ఆదివారం చోటుచేసుకుంది. జహీరాబాద్ రూరల్ సీఐ జక్కుల హనుమంతు కథనం ప్రకారం.. జహీరాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని రంజోల్ గ్రామానికి చెందిన కుమ్మరి గోపాల్, రెండేండ్లుగా మూర్ఛతో బాధపడుతున్నాడన్నారు. గ్రామ సమీపంలోని కత్వా కాల్వలోని నీటిలో దిగి ఈత రాక పోవడంతో ప్రమాదవశాత్తు మునిగి మృతి చెందినట్టు పేర్కొన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఐటీఐ కళాశాల ఏర్పాటుకు స్థల పరిశీలన

నారాయణఖేడ్, అక్టోబర్ 20 : నారాయణఖేడ్‌లో నూతనంగా ఏర్పాటు కానున్న ఐటీఐ కళాశాల భవన నిర్మాణం కోసం ఆదివారం స్థానిక ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ్‌రెడ్డి స్థలాన్ని పరిశీలించారు. ఇందులో భాగంగా పట్టణ సమీపంలో జూకల్ శివారులో గల ప్రభుత్వ ఆదర్శ డిగ్రీ కళాశాల వద్ద రెండున్నా రెకరాల భూమిని ఆర్డీవో అశోక చక్రవర్తితో కలిసి పరిశీలించారు. రాష్ట్ర ఉపాధి, శిక్షణశాఖ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ సూచన మేరకు స్థలాన్ని పరిశీలించామని, నిరుపేద యువతి, యువకులకు కళాశాల ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ ఉన్నారు.

ఐటీఐ కళాశాల కోసం స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సంజీవ్‌రెడ్డి

ఆర్థిక ఇబ్బందులతో దంపతుల ఆత్మహత్య

ఝరాసంగం, అక్టోబర్ 20 : భార్యాభర్తలిద్దరూ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన ఝరాసంగం మండల కేంద్రంలో ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. ఝరాసంగంకు చెందిన బొందిలి ప్రతాప్‌సింగ్ (60), కళావతి (50) కేతకీ సంగమేశ్వరాలయం ఎదుట హోటల్ నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. కొన్నేండ్ల నుంచి వ్యాపారంలో నష్టం వాటిల్లి కుటుంబ పోషణ భారం కావడంతో మనస్తాపానికి గురై వారు సొంత పొలం వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు దవాఖానకు తరలిస్తుండగా, మార్గమధ్యమలో మృతి చెందారు. మృతుడి తమ్ముడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై నరేష్ తెలిపారు.

చిరుధాన్యాలపై అవగాహన

సంగారెడ్డి, అక్టోబర్ 20: గ్రామాల్లో విరివిగా దొరికే చిరుధాన్యాలతో ప్రజల ఆరోగ్యం సురక్షతంగా ఉంటాయని పోషక విలువలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ విద్యార్థులు సూచించారు. ఆదివారం మండల పరిధిలోని ఫసల్‌వాది గ్రామంలో జాతీయ సేవా పథకం-ప్రత్యేక శిబిరం కార్యక్రమంలో ఐదో రోజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల విద్యార్థులు గ్రామంలోని మహిళాలు, చిన్నపిల్లలు, తల్లులు, గర్భిణులకు పోషకాహార లోపంపై అవగాహన కల్పించి తక్కువ ఖర్చులోనే అధిక పోషక విలువలు కలిగిన చిరుధాన్యాలు తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారన్నారు. చిరుదాన్యాల వినియోగంతో ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చని, రాగి లడ్డూలు చేసే విధానాన్ని మహిళలకు చూపించారు. అధికారులు అమీర్‌పాషా, శ్రీలత,అరుణ పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలను అమలు చేయాలి

జహీరాబాద్, అక్టోబర్ 20 : ఆరు గ్యారంటీలను ప్రభుత్వం తప్పక అమలు చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎస్. వీరయ్య డిమాండ్ చేశారు. జహీరాబాద్ పట్టణంలోని షెట్కార్ ఫంక్షన్ హాల్ ఆదివారం జరిగిన సీపీఎం జిల్లా మహా సభల ముగింపు సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఇచ్చిన హామీలను అమలు చేయక పోతే ప్రభుత్వంపై వ్యతిరేకత పెరుగుతోందన్నారు. ఆనంతరం జిల్లా సీపీఐ(ఎం) కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శిగా జయరాజ్, కార్యదర్శి వర్గ సభ్యులుగా మల్లేశం, రాజయ్య, రాంచందర్, సాయిలు, నర్సింలు, జిల్లా కమిటీ సభ్యులుగా మహిపాల్, యాదగిరి, విద్యాసాగర్, రేవంత్ కుమార్, నాగేశ్వర్‌రావు, కృష్ణ, లలితలను ఎన్నుకున్నారు. నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వీరయ్య

న్యాయం జరిగే వరకు పోరాడుతాం

- మా ప్లాట్లు మాకు కావాలి..
- కొల్లూర్ లక్ష్మీపురం ప్లాట్ ఓనర్స్ డిమాండ్..

రామచంద్రాపురం,అక్టోబర్ 20 : రూపాయి..రూపాయి కూడబెట్టి కొనుకున్న ప్లాట్లు తమకు దక్కేవరకు న్యాయ పోరాటం చేస్తామని కొల్లూర్ లక్ష్మీపురం ప్లాట్ ఓనర్స్ హెచ్చరించారు. ఆదివారం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొల్లూర్‌లో వారి ప్లాట్ల స్థలాన్ని చూసుకునేందుకు లక్ష్మీపురం ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్లాట్ ఓనర్లు అక్కడికి వచ్చారు. అదే సమయంలో ఆ ప్లాట్లకు సంబంధించిన స్థలా ల్లో ఇతరులు ఉండడంతో ఇరు వర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది.. విషయం తెలుసుకున్న కొల్లూర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ఇరువర్గాలను సముదాయించే ప్రయత్నం చేశారు. తమ ప్లాట్‌లకు సంబంధించిన భూమిలోకి ఇతరులు ఏవిధంగా వస్తారని, పోలీసులు ఈ విషయంలో వన్‌సైడ్ ఎలా మాట్లాడుతారని ప్లాట్ ఓనర్స్ ప్రశ్నించారు.? కొల్లూర్‌లోని పలు సర్వేనంబర్‌లల్లో 1984లో లేఅవుట్ చేయడంతో భవిష్యత్తు అవసరాల కోసం 1600 మంది ఇక్కడ ప్లాట్‌లను కొనుగోలు చేశామని, మా ప్లాట్‌లకు సంబంధించిన భూములపై ఇతరులు కన్నేసి ఆక్రమించుకోవడానికి ప్రయత్నం చేయడంతో న్యాయ పోరాటం చేస్తున్నామని ప్లాట్ ఓనర్స్ ఇన్‌స్పెక్టర్ రవీందర్‌కు తెలిపారు. ప్లాట్ ఓనర్స్‌కి అనుకూలంగా కోర్టు ఆర్డర్లు ఉనప్పటికీ తమను ప్లాట్లల్లోకి రానివ్వకుండా ప్రైవేట్ వ్యక్తులను పెట్టి అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భూ వివాదం కోర్టులో ఉంది కాబట్టి ఇక్కడ ఎవరూ ఉండకుండా చూసుకోవాలని, తమని బయటకు పంపించి ఇతరులను ఆ భూమిలో ఉండే విధంగా చేస్తే చూస్తు ఊరుకోమని హెచ్చరించారు. ప్లాట్ ఓనర్స్‌కి న్యాయం జరిగేలా తమకు సహకరించాలని ఏసీపీ, ఇన్‌స్పెక్టర్‌ని ప్లాట్ ఓనర్స్ విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం భూ వివాదం కోర్టులో పరిధిలో ఉన్నది కాబట్టి పోలీసులు జోక్యం చేసుకోలేమని, కోర్టు నుంచి వచ్చే తీర్పు మేరకు తమ చర్యలు ఉంటాయని ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

కొల్లూర్ పోలీస్‌స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్ రవీందర్‌తో మాట్లాడుతున్న ప్లాట్ ఓనర్లు

బీఆర్ఎస్‌లో కాంగ్రెస్ నేతల చేరిక

నారాయణఖేడ్, అక్టోబర్ 20 : నారాయణఖేడ్ మండలం కిషన్‌నాయక్ తండా మాజీ ఉపసర్పంచ్ లస్కర్‌నాయక్, నమ్లిమెట్ గ్రామానికి చెంది బొక్క బెత్తయ్య కాంగ్రెస్‌ను వీడి ఆదివారం నారాయణఖేడ్‌లో మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల వేళ అనేక హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను నెరవేర్చకుండా మోసపూరితంగా వ్యవహరించడం నచ్చక కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో చేరుతున్నామన్నారు. నాయకులు లక్ష్మారెడ్డి, అనిల్‌గౌడ్, యాదయ్య, సాయిలు, నర్సింహారెడ్డి, అంజయ్య, ముజామ్మిల్, మల్‌గొండ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

పిచ్చికుక్క స్వైర విహారం

గజ్వేల్, అక్టోబర్ 20: మండలంలోని కొడకండ్లలో ఆదివారం పిచ్చి కుక్క స్వైరవిహారం చేసి గ్రామస్తులను తీవ్రంగా గాయపర్చింది. ఉదయం తొమ్మది గంటల ప్రాంతంలో పుల్ల పోచవ్వను కరిచిన కుక్క మధ్యాహ్నం సమయంలో మూడేండ్ల చిన్నారి శ్రీవిద్య, బలిజే వీరమ్మను తీవ్రంగా గాయపర్చింది. దీంతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. గ్రామంలో కుక్కల బెడద తీవ్రంగా ఉన్నా అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

బీసీ హాస్టల్ అభివృద్ధికి కృషి

రామచంద్రాపురం,అక్టోబర్ 20 : బీసీ బాలికల హాస్టల్ అభివృద్ధికి కృషి చేస్తామని కార్పొరేటర్ పుష్పానగేశ్ అన్నారు. ఆదివారం ఆర్సీపురం డివిజన్‌లోని ఓల్డ్ ఆర్సీపురంలో ఉన్న బీసీ బాలికల హాస్టల్‌లో ప్రిన్సిపాల్ లక్ష్మీతో కలిసి కార్పొరేటర్ విద్యార్థినులకు దుప్పట్లు అందజేశారు. కార్యక్రమంలో ప్రకాశ్, సురేశ్, సతీశ్ తదితరులు ఉన్నారు.